


# దొంగ అరెస్టు, రిమాండ్

**నిందితుడు 3 దొంగతనం కేసు ల్లో నగదు కాజేత**
**ఉట్నూర్ ఎస్సై విజయ్**

ఉట్నూర్, మార్చి 16, (ప్రజా జ్యోతి)
ఉట్నూర్ పోలీస్ ఎస్సై విజ య్ సిబ్బందితో కలిసి పట్టణం లో జరిగిన కొన్ని కీలక కేసు ల లో నేరస్తుడైన అందారే సిద్దేశ్వ ర్ S/o రాము అనే వ్యక్తి ని ఉ ట్నూర్ బస్టాండ్ లో హైదరా బాద్ నుంచి వస్తున్నాడనే స మాచారం మేరకు పట్టుకు న్నారు. ఇట్టి నేరస్థుడు గతం లో బాధితురాలు అందారే వ నిత అను ఆమె దగ్గర నుండి 16.02.2026 రోజున ఆటోలో వెళుతుండగా 60 వేల రూపా యలు లాక్కొని పారిపోయా డు. అలాగే తేదీ 01-10: 202 5 రోజున ఎవ్వరూ లేని సమ యం చూసి బాధితురాలు వే ల్పుల రాజమణి అను ఆమె ఇంట్లో చొరబడి 23 వేల రూ పాయలు కాజేశాడు. అలాగే 12.10.2025 రోజున జాదో ప్రమోద్ ఇంట్లో 29 వేల రూ పాయలు కాజేశాడు. అలాగే 2023లో మరికొందరి ఇంట్లో డబ్బు కాజేసినట్టు ఎస్సై విజ య్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కానిస్టేబుళ్లు నరేష్, తానా జీ, ప్రేమ్ లు పాల్గొన్నారు.




మంగళవారం 17-3-2026 పేజీ :12

# సమిష్టి కృషితోనే మాదక ద్రవ్యాల నిర్మూలన

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- జిల్లాలో గంజాయి నిర్మూలనకై ప్రత్యేక చర్యలు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 16,(ప్రజా జ్యోతి)

జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనకు అధికా రులు సమన్వయంతో పని చే యాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారు లను ఆదేశించా రు. సోమవారం కలెక్టరేట్ స మావేశ మందిరంలో గంజా యి సాగు, మాదక ద్రవ్యాల ని ర్మూలనపై ఎస్పీ అఖిల్ మహా జన్ తో కలిసి సంబంధిత శా ఖల అధికారులతో ఆయన స మీక్ష సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ మాట్లాడు తూ, జిల్లాను గం జాయి రహిత జిల్లాగా మా ర్చేందుకు అధికారులు సమ న్వయంతో పనిచేయాలని అ న్నారు. మాదక ద్రవ్యాల వ్యా ప్తిని అరికట్టేందుకు పోలీస్ శా ఖతో పాటు విద్యాశాఖ, రెవె న్యూ, ఆరోగ్య శాఖలు, ప్రజ లు సమిష్టిగా కృషి చేయాల్సి న అవసరం ఉందన్నారు. జి ల్లాలో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి గ్రామాలు, పట్ట ణాలు, పాఠశాలలు, కళాశా లల్లో అవగాహన కార్యక్రమా లు నిర్వహిచడం జరుగుతుం దని, విద్యార్థుల్లో మాదక ద్ర వ్యాలపై చైతన్యం కల్పించేం దుకు పాఠశాలలు, కళాశాల ల్లో పెయింటింగ్ పోటీలు,

- మిగతా 9లో






## జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక డ్రైవ్

- ప్రతిరోజు జిల్లాలో 20 ప్రత్యేక బృందాలచే తనిఖీలు
- నేర రహిత సమాజ నిర్మాణా నికి జిల్లా పోలీసుల కృషి
- ఓపెన్ డ్రింకింగ్ చేస్తే ఇకనుండి ఎఫ్ఐఆర్ కేసులు నమోదు
- పబ్లిక్ న్యూసెన్స్ కేసు సైతం నమోదు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలు

# పెండింగ్ పెట్టవద్దు

**త్వరితగతిన పరిష్కరించాలి**
**జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్**



ఆదిలాబాద్ బ్యూరో,మార్చి 16, (ప్రజా జ్యోతి)

'ప్రజావాణి' కార్యక్రమంలో ప్ర జల నుంచి స్వీకరించిన అర్జీల ను పెండింగ్‌లో పెట్టకుండా, త్వరితగతిన పరిష్కరించాల ని జిల్లా స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ రాజేశ్వర్ అధికారు లను ఆదేశించారు. సోమవా రం కలెక్టరేట్ సమావేశ మంది రంలో నిర్వహించిన ప్రజావా ణి కార్యక్రమంలో ఆయన పా ల్గొని, జిల్లా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతు లు స్వీకరించారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ అధి కారులను ఉద్దేశించి మాట్లా డుతూ ప్రజావాణిలో వచ్చే ప్ర తి దరఖాస్తును అత్యంత ప్రా ధాన్యతగా పరిగణించాలన్నా రు. అర్జీల పట్ల ఎట్టి పరిస్థితు ల్లోనూ నిర్లక్ష్యం వహించకూడ దని, శాఖల వారీగా వాటిని సునిశితంగా సమీక్షించి నిర్ణీత గడువులోగా పరిష్కరించా ల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు.ఈ వారం జరిగిన ప్రజావాణిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పింఛన్లు, మహాత్మా గాంధీ జా తీయ ఉపాధి హామీ పనులు, భూభారతి తదితర సమస్య లపైనే ప్రజల నుంచి ఎక్కువ గా దరఖాస్తులు వచ్చినట్లు అ దనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 85 వి నతులు అందాయని పేర్కొ న్నారు. ఆయా అర్జీలను వెం టనే సంబంధిత శాఖలకు పం పించి, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని అ ధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనో హర్, ఏవో వర్ణ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు గని పెన్షనర్లకు 50 శాతం పెన్షన్ పెంపు డిమాండ్

- ఈ నెల 30న జంతర్ మంతర్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలి
- మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపు



**మంచిర్యాల, 16, మార్చి ( ప్రజా జ్యోతి ):** గత 28 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని బొగ్గు గని పెన్షనర్లకు కరువు భత్యంతో కలిపి కనీసం 50 శాతం పెన్షన్ పెంచాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో సంఘం లో సోమవారం సమావేశం నిర్వహించి, ఈ నెల 30న న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే అఖిల భారత బొగ్గు పెన్షనర్ల సంఘం ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. సమావేశంలో మాట్లాడిన నాయకులు 1998లో కుదిరిన ఒప్పందం ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మార్కెట్ ధరల పెరుగుదల మేరకు కోల్ మైన్స్ పెన్షన్ పెంచాల్సి ఉన్నప్పటికీ, గత 28 సంవత్సరాలుగా ఒక్క పైసా కూడా పెంపు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అనేక మంది బొగ్గు గని పెన్షనర్లు నెలకు 350 నుంచి 1000 లోపు మాత్రమే పెన్షన్ పొందుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అత్యల్ప పెన్షన్ కారణంగా అనేక మంది వృద్ధులు వైద్య సేవలు కూడా పొందలేక ఇబ్బందులు పడుతున్నారని, పలువురు అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యపై గత 28 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు, ఆందోళనలు చేపట్టినా కేంద్ర ప్రభుత్వం, కోల్ ఇండియా యాజమాన్యం, జాతీయ కార్మిక సంఘాలు సరైన స్పందన చూపలేదని విమర్శించారు. అదేవిధంగా సిపి ఆర్ ఎం ఎస్ --హెల్త్ కార్డు ద్వారా 25 లక్షల వరకు వైద్య సదుపాయం కల్పించాలని, 2016 నుంచే అమల్లోకి వచ్చిన గ్రాట్యుటీ సీలింగ్ 20 లక్షలు పెన్షనర్లకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 30న న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని సంఘం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, ఉపాధ్యక్షుడు ఏ. గంగయ్య, కార్యదర్శి ఎన్. అంజయ్యతో పాటు నాయకులు ఆర్. రమేష్ లాల్, మురహరి, రమేష్, సూర్యం, కె. శంకర్, ఎం. రాజమల్లు, పులి కృష్ణ, ఏ. ప్రభాకర్, ముత్తె భానయ్య, దుర్గం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అధికారులలో పెరుగుతున్న అసంతృప్తి





**మంచిర్యాల, 16, మార్చి ( ప్రజా జ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సిసిఎల్)లో అధికారుల వేతనాలు, సేవా నిబంధనలు, పెండింగ్ ప్రయోజనాలపై అసంతృప్తి పెరుగుతోంది. ముఖ్యంగా పీఆర్‌పీ (పెర్ఫార్మన్స్ రిలేటెడ్ పే ) చెల్లింపుల అంశం మరోసారి చర్చనీయాంశంగా మారగా, సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె నోటీసు ఇవ్వాల్సి వస్తుందని సింగరేణి అధికారుల సంఘం హెచ్చరించింది. ముఖ్యంగా అధికారులకు వీఆర్పీ చెల్లింపులపై చాలాసార్లు నిరసనలు వినతి పత్రాలు సమర్పించారు. తాజాగా అధికారుల సమస్యలపై ఆదివారం రామగుండం రీజియన్‌లో నిర్వహించిన సంఘం కార్యవర్గ సమావేశంలో అధికారుల వేతన నిర్మాణం, పీఆర్‌పీ చెల్లింపులు, ఇతర సంక్షేమ అంశాలపై విస్తృతంగా విస్తృతంగా చర్చించారు. సింగరేణిలో పనిచేస్తున్న అధికారుల వేతనాలు ప్రస్తుతం ఇతర ప్రభుత్వ రంగ సంస్థలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం అమలులో ఉన్న వేతన నిర్మాణం ప్రకారం ఈ -2 గ్రేడ్ అధికారులకు బేసిక్ పే సుమారు 50 వేల వరకు, ఈ -3 గ్రేడ్‌లో 60 వేల వరకు, ఈ -4 గ్రేడ్‌లో 70 వేల వరకు మాత్రమే ఉన్నట్లు తెలిపారు. సింగరేణిలో పనిచేస్తున్న అధికారుల్లో 70 శాతం కంటే ఎక్కువ మంది ఈ మధ్యస్థ మరియు దిగువ గ్రేడ్‌లలోనే ఉన్నందున వారి వేతనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని సంఘం నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో సింగరేణి అధికారులకు కోల్ ఇండియా లిమిటెడ్ ( సిఐఎల్ ) అధికారులతో సమానమైన వేతనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే పీఆర్‌పీ, టీఏడీఏ, సెలవుల విధానం తదితర ప్రయోజనాలను కూడా సిఐఎల్ ప్రమాణాలకు అనుగుణంగా అమలు చేయాలని కోరారు. ఇదే సమయంలో 202223, 202324 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన పీఆర్‌పీ చెల్లింపులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్న విషయాన్ని గుర్తు చేస్తూ, వాటిని తక్షణమే విడుదల చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. ఇటీవల పీఆర్‌పీ చెల్లింపుల లెక్కల విషయంలో దాదాపు 274 కోట్ల వరకు కోతలు జరిగాయన్న ప్రచారం నేపథ్యంలో అధికారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. సంస్థ లాభాల లెక్కలు, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్ణయాలు తీసుకుంటున్నామని యాజమాన్యం చెబుతున్నప్పటికీ ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని అధికార సంఘాలు కోరుతున్నాయి. సింగరేణి అధికారుల వేతనాలు, సేవా నిబంధనలు, పెండింగ్ ప్రయోజనాలపై ప్రభుత్వం మరియు యాజమాన్యం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని సంఘం విజ్ఞప్తి చేసింది. లేనిపక్షంలో నేటి నుంచే సమ్మె నోటీసు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని సంఘం హెచ్చరించింది. ఉమొత్తానికి పీఆర్‌పీ చెల్లింపులు, వేతన సమానత్వం, ఇతర సంక్షేమ అంశాలపై స్పష్టత రాకపోతే సింగరేణిలో అధికారుల ఆందోళనలు మరింత ముదిరే అవకాశముందని పరిశీలకులు భావిస్తున్నారు.



# వేలంలో దిన,వారసంతలను దక్కించుకున్న గంగన్న

**జన్నారం,మార్చ్16(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని పోనకల్ గ్రామపంచాయతీకి కాసుల పంట కురిసింది. సోమవారం రోజున ఆ గ్రామ దిన,వారసంత వేలంల ద్వారా పంచాయతీకి 1414000/- రూపాయల ఆదాయం లభించిందని సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్తా లు పేర్కొన్నారు.ఏప్రిల్ 2026 నుండి మార్చ్ 2027 వరకు ఒక సంవత్సరం కాలం పాటు నిర్వహించిన దిన, వార సంతల వేలం కోసం సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పలువురు నుండి డిపాజిట్లను స్వీకరించారు.అనంతరం నిర్వహించిన వేలం పాటలో పోనకల్ గ్రామానికి చెందిన బీనవేని గంగన్న దిన సంత వేలం పాటను 4,90,000 లకు, వారసంత వేలంను 9,24,000 రూపాయలకు అత్యధిక వేలం పాట పాడి మళ్లీ ఆయనే చేజిక్కించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీకి కాసుల వర్షం కురిపించిన గంగన్నను అధికారులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఎంపీఓ జలంధర్, సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, ఉపసర్పంచ్ అప్పాల జలపతి, బిల్ కలెక్టర్ అనిల్, వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలో ఈ నెల 18 న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జిఎం మునిగంటి శ్రీనివాస్**

**మంచిర్యాల, 16, మార్చి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియాలో ప్రతీ నెల నిర్వహించే ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఈనెల 18న నస్పూర్ కాలనీలో నిర్వహిస్తున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సోమవారం తెలిపారు. బుదవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ ఆయుర్వేద వైద్య శిబిరం నస్పూర్లోని మనోరంజన్ సముదాయము లో కొనసాగుతుంది అని జీఎం తెలిపారు. హైదరాబాద్ మాతా రీసెర్చ్ సెంటర్కు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ విశ్వానాథ మహర్షి ఆధ్వర్యంలోఈ ఉచిత వైద్య శిభిరం నిర్వహించ పడుతుందని తెలిపారు.దీర్ఘకాలిక వ్యాదులు అయిన బీపీ, షుగర్, లతో పాటు మలబద్ధకం, పక్షవాతం, కీళ్లనొప్పులు, వెన్ను నొప్పి ఇతర వ్యాదులతో బాదపడే వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించటంతో పాటు మందులను అందిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబసభ్యులు , స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని జీఎం మునిగంటి శ్రీనివాస్ కోరారు.



# ట్రేడ్స్‌మెన్స్‌కు ఛార్జింగ్ భత్యం పెంచాలి

**ట్రేడ్స్‌మెన్స్‌కు సహాయకులను నియమించాలి**

**ఐఎన్టీయూసీ సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు**




**మంచిర్యాల, 16, మార్చి, (ప్రజా జ్యోతి):** ట్రేడ్స్‌మెన్స్‌కు ఛార్జింగ్ భత్యం పెంచడంతో పాటు ట్రేడ్స్‌మెన్స్‌కు సహాయకులను నియమించి వారి సమస్యలను పరిష్కరించాలని ఐఎన్టీయూసీ సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు కోరారు. సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ప్రాంత సూపర్వైజర్ల, ట్రేడ్ మెన్ ల సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఐఎన్టీయూసీ సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ కనీస వేతనాల మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి బి. జనక ప్రసాద్ ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశానికి పేరం రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నైపుణ్య కార్మికుల హక్కుల కోసం దీర్ఘకాలంగా పోరాటం చేసిన పదవీ విరమణ పొందిన సాంకేతిక నిపుణులను శ్రీరాంపూర్ ప్రాంత ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు ఘనంగా సన్మానించారు. వారి విశేష సేవలను కొనియాడారు. మంత్రి రామయ్య (ఆర్కే8), ఏనుగు రవీందర్ రెడ్డి (ఆర్కే8), ఈదుల సత్తయ్య (ఎస్ఆర్‌పీ1), రాజమల్లు (ఆర్కే7), సారంగపాణి (ఆర్కే7)లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ గనులు, విభాగాల నుంచి వచ్చిన విద్యుత్ మెకానిక్కు, యంత్రాల మెకానిక్కు, వెల్డింగ్ కార్మికులు, సహాయకులు, మోటార్ మెకానిక్కు, యంత్రాల ఆపరేటర్లు తదితరులు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో నైపుణ్య కార్మికులకు ప్రస్తుతం అందిస్తున్న అదనపు పని భత్యాన్ని పెంచాలని, పనిభారం తగ్గించేందుకు సహాయకులను నియమించాలని కోరారు. సహాయకుల పదవిలో నియామకాలు చేపట్టి యంత్రాల మెకానిక్ సహాయకులు, విద్యుత్ మెకానిక్ సహాయకులుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి పని పాళీలో ప్రతి పని విభాగానికి విద్యుత్ పర్యవేక్షకుడు, యాంత్రిక పర్యవేక్షకుడిని కేటాయించాలని సూచించారు. విద్యుత్ మెకానిక్కు, యంత్రాల మెకానిక్కు గనుల్లో ప్రాంతాల వారీగా పని కేటాయింపు చేయాలని, సీనియార్టీ ప్రకారం ఖాళీల్లో పర్యవేక్షకులుగా నియమిస్తూ పదోన్నతులు ఇవ్వాలని కోరారు. వెల్డింగ్ కార్మికులకు గతంలో ఉన్నట్లుగా రోజుకు ఆరు గంటల పని విధానం అమలు చేయాలని తెలిపారు. విశ్రాంతి దినాల విషయంలో అమలు చేస్తున్న ఎన్‌మైనస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. డ్యూటీలో ఉన్న నైపుణ్య కార్మికులకు విశ్రాంతి గదులు మరియు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఉద్యోగ కేటాయింపు విధానంలో మార్పులు చేసి సరైన పదోన్నతి అవకాశాలు కల్పించాలని సమావేశంలో పేర్కొన్నారు. విద్యుత్ మెకానిక్కు, యంత్రాల మెకానిక్కుకు ప్రతి సంవత్సరం కనీసం 20 రోజులు వృత్తి శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇవ్వాలని, పనులకు అవసరమైన ఆధునిక పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. గనుల్లో పనిచేసే నైపుణ్య కార్మికులకు చేతి తొడుగులు, భద్రతా చెప్పులు, తల రక్షణ కవచం వంటి భద్రతా సామగ్రి అందించాలని, భూగర్భంలో పనిచేసేవారికి ప్రమాద భత్యం పెంచాలని కోరారు. ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో అదనపు పని అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. భూగర్భం, భూమి పైభాగంలో పనిచేసే విద్యుత్ మెకానిక్కు ఇన్సులేటెడ్ చేతి తొడుగులు, భద్రతా చెప్పులు, తల రక్షణ కవచం, ముఖ రక్షణ కవచం వంటి నాణ్యమైన భద్రతా పరికరాలు అందించాలని కోరారు. విద్యుత్ నిర్వహణ పనులకు అవసరమైన ఆధునిక పరికరాలు, విడి భాగాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్ మెకానిక్కు అధునాతన విద్యుత్ శిక్షణ ఇవ్వడంతో పాటు గని భద్రతా నియమావళి ప్రకారం భద్రతా శిక్షణ నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యుత్ మెకానిక్ నుంచి సీనియర్ విద్యుత్ మెకానిక్, ఫోర్‌మాన్, పర్యవేక్షకుడు స్థాయిలకు సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి గనిలో సరిపడా విద్యుత్ మెకానిక్లను నియమించాలని కోరారు. విద్యుత్ మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని, పాత కేబుళ్లను మార్చడం, విద్యుత్ ఉపకేంద్రాలను ఆధునికీకరించడం, భూగర్భ సమాచార వ్యవస్థను మెరుగుపరచాలని సూచించారు. గనుల్లో పనిచేసే కార్మికులకు గని ముఖద్వారం వద్ద స్నాన సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యక్షులు గరిగే స్వామి, పేరం రమేశ్, విద్యుత్‌యాంత్రిక విభాగ ఇన్‌చార్జ్ తిరుపతి రాజు, ప్రధాన కార్యదర్శి జీవన్ జోయల్, బ్రహ్మచారి, అశోక్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రాంత కమిటీ, గని కమిటీ నాయకులు గోపాల్ రెడ్డి, వీరమల్లు, చీలం చిన్నయ్య, ప్రవీణ్, ఎస్. తిరుపతి రెడ్డి, ఎ. తిరుపతి రెడ్డి, అజయ్, మహేష్ రాజు, నరసింహ రెడ్డి, సంబయ్య, గుర్రపు సతీష్, ఒరం జగన్, జీవన్ రావు, బి. రమేష్, శ్రీధర్, మహేందర్ రెడ్డి, రామకృష్ణ, చందు, సంతోష్, తిరుపతి తదితరులతో పాటు సుమారు 200 మంది కార్మికులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శుభ్రత కార్యక్రమం

**మంచిర్యాల, 16, మార్చి (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం శుభ్రత మరియు శానిటేషన్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత సిబ్బందితో కలిసి కార్యాలయ ప్రాంగణం మరియు వివిధ విభాగాలను పరిశీలించారు. కార్యాలయంలోని అన్ని విభాగాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శుభ్రతను కచ్చితంగా పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆమె సిబ్బందికి సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్య పరిరక్షణకు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొని శుభ్రత కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.



# వీధి కుక్క దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు.



**జన్నారం,మార్చ్16(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని లింగయ్యపల్లి గ్రామానికి చెందిన యాదగిరి ఆదిత్య అనే ఆరు సంవత్సరాల బాలుడిపై సోమవారం వీధి కుక్క దాడి చేసి తీవ్ర గాయాలు చేసింది.గ్రామంలోని ఇంటి ముందర బాలుడు ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్క దాడి చేసి పెదవి పైన,చెవి కింద గాయపరిచింది.దాడి ఘటన చూసిన అక్కడివారు పరుగున వచ్చి ఆ కుక్కను కొట్టి తరిమి వేశారు. బాలుని చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తల్లిదండ్రులు యాదగిరి గోపాల్,శిరీష తెలిపారు.బాలున్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆ గ్రామ సర్పంచి వనిత– శ్రీనివాస్ పరామర్శించారు. వీధి కుక్కలను గ్రామాల్లో నుండి తరిమేవేసేల అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బీసీ మహిళలకు సబ్‌కోటా కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి

**మంచిర్యాల, 16,మార్చి (ప్రజా జ్యోతి):** చట్టసభల్లో మహిళలకు కల్పించే రిజర్వేషన్లలో సామాజిక న్యాయం సాధించాలంటే వెనుకబడిన వర్గాల (బీసీ) మహిళలకు ప్రత్యేక ఉపకోటా కల్పించాలని మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్‌కోటా ఏర్పాటు చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఈ సందర్భంగా సమితి నాయకులు కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ఎలాంటి ఉపకోటా లేకపోవడం వల్ల వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 1952 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర అసెంబ్లీకి మొత్తం 94 మంది మహిళలు ఎన్నికవగా అందులో అగ్రకులాలకు చెందిన మహిళలు 54 మంది ఉన్నారని, బీసీ మహిళలు కేవలం ఎనిమిది మంది మాత్రమే ఎన్నిక కావడం వివక్షకు నిదర్శనమని అ న్నారు.రాష్ట్ర జనాభాలో సుమారు రెండు శాతం మాత్రమే ఉన్న అగ్రకులాల మహిళలు 54 మంది ఎన్నికవగా, రాష్ట్ర జనాభాలో సుమారు 30 శాతం ఉన్న బీసీ మహిళలు కేవలం ఎనిమిది మంది మాత్రమే ఎన్నిక కావడం సామాజిక అసమానతకు దారితీస్తుందని అన్నారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ఉపకోటా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహిళల్లో చైతన్యం తీసుకువచ్చి రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, జిల్లా నాయకులు గజ్జెల్లి వెంకన్న, వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కార్మికుల పట్ల చేస్తున్న అన్యాయాన్ని సహించలేక ఏఐటీయూసీకి రాజీనామా చేస్తున్నారు





### ఎచ్ ఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్

**మంచిర్యాల, 16, మార్చి ( ప్రజా జ్యోతి):** సింగరేణిలోని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కార్మికుల పట్ల చేస్తున్న అన్యాయాన్ని సహించలేక ఏఐటీయూసీకి రాజీనామా చేస్తున్నారని ఎచ్ ఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ తెలిపారు. హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కార్మికుల పట్ల చేస్తున్న అన్యాయాన్ని సహించలేక రాజీనామా చేసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోషం, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి నాగేందర్ హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారిచే తమ హెచ్ఎంఎస్ లోకి చేరినట్లు తెలిపారు. ఆర్. జి -1 ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆరేల్లి పోషం ను వర్క్ షాప్ పిట్ కార్యదర్శిగా నాగేందర్ ను ఈ సందర్భంగా పరిచయం చేశారు. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ, గుర్తింపు సంఘం కలా పరిమితి ఎప్పుడో ముసిందన్నారు. అయినా కూడా యాజమాన్యం కు వత్తాసు పలుకు తుందాన్నారు., డిప్యూటేషన్, క్వార్టర్స్, ప్రమోషన్ వారికి చెప్పినవారికి చేసి లబ్ధి చేస్తున్నారు, అది వెంటనే మానుకొని అన్ని సంఘాలను సమానంగా చూడాలని, వారు చెప్పినట్లుగా చేయడం మానుకోవాలన్నారు. రెఫరల్ పై హాస్పిటల్ కి వెళ్ళిన కార్మికులను కంపెనీ పూర్తి డబ్బులు చెల్లించలేదు మీరు కడితేనే డిశ్చార్జ్ చేస్తాం అని ఇబ్బంది పెడుతుంది వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణిలో నేడు గుర్తింపు, అతని విద్య సంఘాల వైఫల్యం వల్ల మెడికల్ బోర్డు ఆగిపోయిందని విమర్శించారు. వెంటనే మెడికల్ బోర్డు నిర్గహించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఉన్న సంఘాలు పూర్తి గా వైఫల్యం చెందాయని, కార్మికుల పక్షాన కోట్లాడేందుకు తమ యూనియన్ సిద్ధంగా ఉందని ఆ సమస్య మా వద్దకు రండి జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రియాజ్ అహ్మద్, జనరల్ సెక్రటరీ, ఖయ్యూం, డిప్యూటీ జనరల్ సెక్రటరీ, ఆరేల్లి పోషం, వైస్ ప్రెసిడెంట్ , గాలి కిరణ్ కుమార్, ఛీఫ్ వైస్ ప్రెసిడెంట్ , పల్లె క్రాంతి కుమార్, బ్రాంచ్ సెక్రటరీ, దెబ్బెట సతీష్, జాయింట్ సెక్రటరీ, దుర్గం శ్రీనివాస్, కోశాధికారి, రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ,నాగేందర్, పిట్ కార్యదర్శి, ఏరియా వర్క్ షాప్,శ్రీధర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ, సార్ల తిరుపతి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ హామీలను తక్షణమే అమలు చేయాలి

### తహసీల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి పత్రం



**మంచిర్యాల, 16, మార్చి ( ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ మంచిర్యాల పట్టణంలోని తహసీల్దార్‌కు బీజేపీ నాయకులు సోమవారం వినతి పత్రం సమర్పించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ రావు, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ల ఆదేశాల మేరకు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు వాటిలో చాలా హామీలు అమలు కాలేదని విమర్శించారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించడం, నిరుద్యోగ భృతి ఇవ్వడం, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు పెన్షన్లు పెంపు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి కీలక హామీలు అమలు కావడం లేదని తెలిపారు. జిల్లాలో రైతులు తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని, రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. అలాగే వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన వారందరికీ అందడం లేదని తెలిపారు. జిల్లా కేంద్రంలో దరఖాస్తు చేసుకున్న అనేక మంది వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన వారందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇండ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు సమర్పించిన దరఖాస్తులు ఇంకా పరిష్కారం కాలేదని, వాటిని తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు. జిల్లా ప్రజలు పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాల కొరతతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా నివాస, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోందని, అనేక ప్రభుత్వ పథకాలకు ఈ పత్రాలు అవసరమవుతున్నందున నిర్ణీత సమయంలో ధ్రువీకరణ పత్రాలు జారీ చేసి అర్హులైన వారు నష్టపోకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గర్మిళ్ల జోన్ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్‌కుమార్, బోట్ల సత్యనారాయణ, 12వ డివిజన్ కార్పొరేటర్ కస్తూరి నాగరాజు, గర్మిళ్ల జోన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ ములుకాల కుమార్, గర్మిళ్ల జోన్ ప్రధాన కార్యదర్శి బింగి సత్యనారాయణ, కర్రె లచ్చన్న, మెట్టుపల్లి జయరాం రావు, వైద్య శ్రీధర్, అంకం మనోజ్, నాంపల్లి శ్రీను, రాజేంద్రప్రసాద్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.




# హైదరాబాద్‌లో క్రిస్టియన్ భవన్ నిర్మాణానికి కృషి చేస్తా ( మంత్రి వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల, 16, మార్చి ( ప్రజా జ్యోతి ):** హైదరాబాద్ నగరంలో క్రిస్టియన్ భవన్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి జి . వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ అనుమతి తీసుకొచ్చేలా కృషి చేస్తానన్నా రు. ఎలాంటి వివాదాలు లేని అనుకూల ప్రదేశాన్ని గుర్తించి క్రిస్టియన్ భవన్ నిర్మాణం చేపట్టేలా ప్రయత్నాలు చేస్తానన్నారు. సోమవారం హైదరాబాద్ నగరంలోని మెట్టుగూడలో గ్లోబల్ క్రిస్టియన్ లా బోర్డ్ కార్యాలయాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్లోబల్ క్రిస్టియన్ లా బోర్డ్ స్థాపన ఒక మంచి పరిణామమని అభిప్రాయపడ్డారు. క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ బోర్డ్ సమర్థవంతంగా పని చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద మరియు అవసరమైన క్రైస్తవులకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ బోర్డ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మంత్రి అ న్నారు. ముఖ్యంగా క్రైస్తవులకు లీగల్ పరంగా అవసరమైన సహాయం అందించడంలో ఈ లా బోర్డ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. క్రైస్తవ మైనారిటీ సంక్షేమంలో మహిళల అభివృద్ధి కూడా ఎంతో ముఖ్యమని, క్రైస్తవ మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు విస్తృతంగా వినియోగించు కోవాలని సూచించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలి

**మంచిర్యాల, 16,మార్చి ( ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతంలో గల ఆదర్శ పాఠశాలలు సోమవారం సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఆహారం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. బాలికల వసతి గృహంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం హాజీపూర్ మండలం గుడిపేట లోని చందనాపూర్ లో గల పట్టణ ఆవాస పాఠశాలను సందర్శించి పాఠశాలలో చేపట్టిన అదనపు గదులు, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వంటశాలను సందర్శించి విద్యార్థుల ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు.



## సింగరేణి ఉద్యోగి, యుగేందర్ సాయికి జాతీయ స్థాయిలో 'బెస్ట్ సోషల్ వర్కర్' అవార్డు



**మంచిర్యాల, 16,మార్చి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా కు చెందిన సింగరేణి ఉద్యోగి యుగేందర్ సాయి జాతీయ స్థాయిలో 'బెస్ట్ సోషల్ వర్కర్' అవార్డును అందుకున్నారు. తిరుపతిలో ఈ నెల 15న నిర్వహించిన బహుజన సాహిత్య అకాడమీ 18 వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన విశేష సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ ఈ గౌరవాన్ని అందజేసింది. అకాడమీ జాతీయ అధ్యక్షులు సహా పలువురు ప్రముఖులు యుగేందర్ సాయిని అభినందించారు. కోవిడ్-19 విపత్తు సమయంలో బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించడం, నిరుపేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడంలో యుగేందర్ సాయి ముందుండి పనిచేశారు. అలాగే సమాజంలో సేవా భావాన్ని పెంపొందించేలా పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ సామాజిక సేవలో తనదైన ముద్ర వేశారు. ఈ సందర్భంగా యుగంధర్ సాయి మాట్లాడుతూ,అలాగే మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రేరణ కలిగించేలా మోటివేషనల్ స్పీకర్‌గా కూడా ప్రసంగిస్తూ, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డు అందుకున్న సందర్భంగా ఆయనకు పలువురు ప్రముఖులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

## సిలిండర్లను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు: ఎస్పీ నితికా పంత్

- వంట గ్యాస్ కొరత లేదు: వదంతులను నమ్మవద్దు జిల్లా ఎస్పీ
- సిలిండర్ల బ్లాక్ మార్కెట్‌పై ప్రత్యేక నిఘా
- కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
- అధిక ధరలకు సిలిండర్లు అమ్మితే కఠిన చర్యలు: ఎస్పీ హెచ్చరిక
- డెలివరీ బాయ్స్ అధిక ధరలు వసూలు చేస్తే ఫిర్యాదు చేయాలి: ఎస్పీ



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 16 ప్రజా జ్యోతి :** జిల్లాలో వంట గ్యాస్ సిలిండర్ల కొరత లేదని జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. సిలిండర్ల కొరతపై సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలు నమ్మవద్దని సూచించారు. జిల్లాలో ఎలాంటి కొరత లేదని, ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వినియోగదారులకు సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అక్రమంగా సిలిండర్లను బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అక్రమ నిల్వలు జరగకుండా, మధ్యవర్తులు అధిక ధరలకు విక్రయించకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించే వారిపై తప్పనిసరిగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సిలిండర్ బుక్ చేసుకున్న వినియోగదారులకు డెలివరీ బాయ్స్ అధిక ధరలకు విక్రయిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాంటి ఘటనలు వెలుగులోకి వస్తే సంబంధిత వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ నితికా పంత్ హెచ్చరించారు.

## తెలంగాణలోని ఐదు రోజులు వానలే వానలు

**కెరమెరి మార్చి 16,ప్రజా జ్యోతి :** తెలంగాణకు రెయిన్ అలర్ట్ బినేటి నుంచి 20వ తేదీ వరకు వానలు ఐదు రోజులపాటు తగ్గనున్న ఉష్ణోగ్రతలు తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది ఉదయం 9గంటల దాటితే బయటకు రావాలంటే ఎండ తీవ్రతతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి పరిస్థితి. ఇక మధ్యాహ్నం సమయంలో ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. సాయంత్రం సమయంలో ఉక్కపోతతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో వాతావరణ శాఖ చల్లటి కబురు తీసుకొచ్చింది. తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 15 నుంచి 20వ తేదీ వరకు ద్రోణి ప్రభావంతో రెండు విడతల్లో కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈనెల 15 నుంచి 17వ తేదీ మధ్య ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. ఈనెల 16వ తేదీ నుంచి 20వ తేదీ మధ్య రాష్ట్రంలోని మరికొన్ని జిల్లాల్లో భారీ నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, పిడుగులు, ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వానలుకూడా పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. పలు జిల్లాల్లో 40డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో వర్షాలు పడనుండటంతో ఎండల తీవ్రత తగ్గనుంది. వారంరోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ఉరుములు, మెరుపుల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. ముఖ్యంగా వర్షాలు పడే సమయంలో పిడుగులు పడే అవకాశం ఉందని, ఈదురు గాలులు వీచే అవకాశం ఉంటుందని.. ఆ సమయాల్లో ప్రజలు చెట్ల కింద, హోర్డింగ్‌లు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు ఉండే ప్రాంతాల్లో ఉండొద్దని, సురక్షిత ప్రాంతాల్లోకి వెళ్లాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.





## మంచిర్యాల ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉగాది పంచాంగ ఆవిష్కరణ

**మంచిర్యాల, 16,మార్చి ( ప్రజా జ్యోతి):** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రూపొందించిన "స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర నూతన పంచాంగం"ను సోమవారం మంచిర్యాలలో ఘనంగా ఆవిష్కరించారు. బ్రహ్మశ్రీ బుడి దామోదర్ సిద్ధాంతి ద్వారా గుణించబడిన ఈ పంచాంగాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ తమ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఉగాది పర్వదినం తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, పంచాంగం మన సంస్కృతి, ఆచార వ్యవహారాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. పండుగలు, శుభకార్యాలు, దైనందిన జీవితంలో పంచాంగానికి ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పండితులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## ఎస్టిపిపి లో రక్తదాన శిబిరం 70 యూనిట్ల రక్తం సేకరణ



**జైపూర్, మార్చి 16: ప్రజా జ్యోతి:** జైపూర్ మండలం లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో పవర్ మేక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ పి ఎం పి ఎల్ సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెన్నకేశవుల చిరంజీవి, చీఫ్ ఓ ఎం మదన్ మోహన్, జీఎం ఈ ఎం నరసింహ రాజు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్, పంతుల, కిరణ్ బాబు (డీజీఎం పర్సనల్), ఎస్టీపీపీ డిస్పెన్సరీ వైద్యురాలు డా. జానకి, పీఎంపీఎల్ ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్, హెచ్ఆర్ మధు, రెడ్ క్రాస్ డాక్టర్ ప్రేమ్ సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణాలను కాపాడేదని రక్త దానం చేయడం మానవతా సేవ అని పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఉద్యోగులు, కార్మికులు ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. శిబిరంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు ఉత్సాహంగా రక్తదానం చేయగా మొత్తం 70 యూనిట్ల రక్తం సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన రక్తదాతలకు, రెడ్ క్రాస్ వైద్య బృందానికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీనుపూజా వివాహా వేడుక జైత్పూర్ బోర్డ్ నాయకులు

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 16 ప్రజా జ్యోతి :** జైత్పూర్ బోర్డ్ గ్రామానికి చెందిన మెహర్లె మెంగు కుమారుడు శ్రీను పూజా వివాహా వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో గ్రామ ప్రజలు, బంధువులు, మరియు పలువురు రాజకీయ నాయకులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేణుక ఆనంద్, వార్డు సభ్యుడు జబారే మహేష్, సోషల్ మీడియా ప్రతినిధి కొటె గిరి, నికురె సంతోష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై కొత్త జంటకు శుభాకాంక్షలు తెలిపారు. వారు నూతన దంపతుల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకకు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, బంధువులు హాజరై వేడుకను మరింత ఉత్సాహభరితం చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**అధికారులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాలు**



**మంచిర్యాల, 16,మార్చి ( ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన దరఖాస్తులను సమన్వయంతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్యతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆఫీస్ మెయింటెనెన్స్ సబార్డినేట్ యూనియన్ ప్రతినిధులు దేవేందర్, రజిత తమ దరఖాస్తులో ఎంసీసీ ఆఫీస్ మెయింటెనెన్స్ సబార్డినేట్‌లకు గత 10 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను నిత్యావసరాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని విడుదల చేయాలని కోరారు. బెల్లంపల్లి పట్టణం 17వ వార్డు షంషేర్ నగర్‌కు చెందిన లక్ష్మణరావు తమ ప్రాంతంలోని ప్రభుత్వ వాటర్ ట్యాంక్‌ను మున్సిపల్ అధికారుల సమన్వయం లేకుండా కూల్చివేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం మామిడిగట్టు గ్రామానికి చెందిన కోట లక్ష్మి తన భర్త వికలాంగుడని, తన కుమారుడు గురుకుల పరీక్ష రాసి 7వ తరగతిలో చేరేందుకు సీటు కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కొత్తూరు గ్రామానికి చెందిన రైతులు గత సీజన్‌లో కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన సన్న రకం వడ్లకు బోనస్ డబ్బులు చెల్లించాలని అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం మాదారం గ్రామానికి చెందిన మహమ్మద్ ముజాహద్ హుస్సేన్ తన భూమిలో కొంత భాగాన్ని ఇతరుల పేరుతో అక్రమంగా పట్టా చేశారని, ఆ పట్టాను రద్దు చేయాలని కోరారు. దండేపల్లి మండలం రెబ్బెనపల్లి మత్స్య సహకార సంఘం సభ్యులు కొత్త సభ్యుల పేర్లు నమోదు చేసే వరకు ఎన్నికలను నిలిపివేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సర్వాయిపేట గ్రామానికి చెందిన ఆలం మల్లేష్ తమ కుటుంబ సభ్యులు మరణించినందున వారి పేరిట ఉన్న భూమిని వారసులైన తమ పేరిట మార్చాలని అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామానికి చెందిన దుర్గమ్మ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై, అధికారులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తులపై ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. నీటిపారుదల, వ్యవసాయం, పంచాయతీరాజ్ శాఖల అధికారులు తమ పరిధిలోని సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో లోతట్టు ప్రాంతాల్లో వరదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొనే గృహాలను గుర్తించి పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలతో హోరెత్తిన ప్రజావాణి

**నేరడిగొండ మార్చి 16(ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మొత్తం ఆరు వినతులను అధికారులు స్వీకరించారు. వృద్ధాప్య, వితంతు పెన్షన్లు, రేషన్ కార్డుల మంజూరు, భూ వివాదాలు, ఉపాధి హామీ బకాయిలపై ఎక్కువగా ఫిర్యాదులు నమోదయ్యాయి. పాత సమస్యల పరిష్కారం కాలేదని బాధితులు తెలిపారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవో శేఖర్, ఎంఈఓ భూమారెడ్డి, ఏఈ నాగేంద్ర ప్రసాద్ రావు, జై దినేష్, సీనియర్ అసిస్టెంట్ మీరాబాయి,కార్యాలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.





## హెచ్ పి వి వ్యాక్సిన్ పట్ల అపోహలు వద్దు

**సారంగాపూర్,మార్చి16,ప్రజా జ్యోతి :** గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నిరోధం కోసం ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న హ్యూమన్ పాపిల్లో వైరస్ ( హెచ్ పి వి ) వ్యాక్సినేషన్ పట్ల అపోహలు వద్దని నిర్మల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్ అన్నారు. సోమవారం మండలంలోని జామ్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మారిన పరిస్థితుల్లో క్యాన్సర్ విపరీతంగా విస్తరిస్తున్నదని ఇందులో మహిళలు ఎక్కువగా ఎదుర్కొనే గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నిరోధం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. 14 సంవత్సరాలు నిండిన బాలికలకు 15 సంవత్సరాల లోపు వరకు ఉచితంగా ఈ వ్యాక్సిన్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పవన్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సౌమ్య, వైద్యులు డాక్టర్ అబ్దుల్ జవాద్, మొయిమిల్ అలీ, మాస్ మీడియా అధికారి రవీందర్, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమోహన్ గౌడ్, ఉష, పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత ఆరోగ్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

**మార్చ్ 16, సిర్పూర్(టి) నియోజకవర్గం.ప్రజా జ్యోతి :** ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్య మంత్రి ప్రజా సంబంధాల అధికారి కార్యాలయం నుండి వచ్చే పత్రికలలోని కథనాలు, ప్రతిరోజు దిన పత్రికలలో వచ్చే కథనాలపై రిజైండర్లకు సమాధానాలు అదే రోజు డిపిఆర్ఓ కార్యాలయానికి సమర్పించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన భోర్కుటే భీం రావు తనకు ఎలాంటి ఆధారం లేనందున ఫించను మంజూరి గురించి దరఖాస్తు చేసుకున్నారు. కాగజ్ నగర్ మండలం బట్టుపల్లి గ్రామ సర్పంచ్ జాదవ్ రాజేందర్ తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో జరిగిన అక్రమాల పై విచారణ జరిపించుట గురించి. రెబ్బెన మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన టేకం బుజంగ్ రావు తనకు గత పట్టా భూమికి తెలంగాణ పాస్ బుక్ జారీ చేయుట గురించి దరఖాస్తు. కాగజ్ నగర్ మండలం రాస్పెల్లి గ్రామానికి చెందిన బొద్దున కోటేష్ తమ గ్రామంలో గల మీసేవ కేంద్రాన్ని రద్దు చేయుట గురించి అర్జి చేయునైనది. రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన ఎల్కరి సవిత తనకు ఒంటరి మహిళ ఫింఛను మంజూరు గురించి దరఖాస్తు. దహేగాం మండలం బిబ్రా గ్రామానికి చెందిన తనకు నారాయణ తమ గ్రామ సర్పంచ్ గారి భార్య తనను బెదిరిస్తున్నందున అతని పై చర్యలు తీసుకొనుట గురించి. కౌటాల మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన మొదంపురి నాగేష్ తనకు దివ్యాంగుల పింఛను మంజూరి గురించి అర్జి చేసుకున్నారు.

## సుర్దాపూర్ లో ఘనంగా వివాహ వేడుక ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప సర్పంచ్ రాందాష్

**కెరమెరి మార్చ్ 15 ప్రజా జ్యోతి :** గ్రామానికి చెందిన ఉప్పుల శ్రీనివాస్ ప్రేమలు దంపతుల కుమారుడు సాయి క్రిష్ణ సౌమ్య వివాహం అనంతరం రిసెప్షన్ సోమవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాందాష్ , అదే దిలీప్ తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు వివాహ వేడుకను సాంప్రదాయబద్ధంగా నిర్వహించగా, హాజరైన అతిథులు వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు



## అదిలాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దావత్-ఏ-ఇఫ్తార్

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 16, (ప్రజా జ్యోతి):** పవిత్ర రంజాన్ మాసంలో ఉ పవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చే సే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం స్థానిక టి ఎన్ జి ఓ గార్డెన్ లో'దావత్- ఏ-ఇఫ్తా ర్, విందు' కార్యక్రమానికి ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఆ యన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పండ్ల ను ఒకరికొకరు తినిపించున్నా రు. ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ రాజర్షిషా మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో ఖు రాన్ ప్రాముఖ్యతను అందరికీ తెలియజేయడం ఒక మంచి పరిణామమని, రాష్ట్ర ప్రభు త్వం తరపున అదిలాబాద్ నియోజకవర్గంలో 1500 కి ట్లు, బోథ్ నియోజకవర్గంలో 750 కిట్లు పేదలకు పంపిణీ చేస్తున్నామని, అలాగే అన్ని మసీదు కమిటీలకు రంజాన్ పండుగ జరుపుకోవడానికి ఆ ర్థిక సహాయం అందిస్తున్నామ ని తెలిపారు. జిల్లాలో మైనారిటీల సంక్షేమం



కోసం చేపట్టిన చర్యలను వివరిస్తూ, బంగారి గూడలోని మైనారిటీ రెసిడెన్ని యల్ పాఠశాలల్లో అధునాత న మౌలిక సదుపాయాలు క ల్పించి విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని అన్నారు. అనంతరం పలువురికి గిఫ్ట్ ప్యాకెట్ కిట్ లను కలెక్టర్, ఎస్పీ అందజేశారు. ఈ ఇఫ్తార్ విందులో మున్సిపల్ వైస్ చై ర్మన్ రోహిత్, మైనారిటీ సంక్షే మ అధికారి కలీమ్, ప్రజా ప్రతి నిధులు, మైనారిటీ సోదరు లు, మత పెద్దలు, జిల్లా అధి కారులు, సిబ్బంది, పాల్గొన్నా రు.

# దేశాభివృద్ధికి జనగణన అత్యంత కీలకం



కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 16 ,( ప్రజాజ్యోతి ):** దేశాభివృద్ధికి జనగణన అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ అభిలాష అన్నారు. భారత జనాభా గణన - 2027 కి సంబంధించి, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సోమవారం అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో జనగణన ప్రక్రియ కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. అధికారులు చేపట్టే జనగణన ఆధారంగానే ప్రభుత్వం ప్రజలకు అవసరమయ్యే పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన, ఇతర ప్రజా ప్రయోజనాల రూపకల్పనలో జనగణన ప్రక్రియ ఆధారం అని అన్నారు. దేశాభివృద్ధికి దిక్సూచిలా నిలిచే జనాభా గణన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జనగణన ప్రక్రియకు సంబంధించి, గృహాల గుర్తింపు, జనగణన వివరాల నమోదులో తప్పులకు తావు ఉండకూడదని పేర్కొన్నారు. మాస్టర్ ట్రైనర్లు అందించే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని వివరించారు. ఎటువంటి సందేహాలు ఉన్నా మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. జనగణన ప్రక్రియను బాధ్యతగా నిర్వర్తించి, విజయవంతం చేయాలన్నారు. మాస్టర్ ట్రైనర్లు అధికారులకు జనగణనకు సంబంధించి అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, సీపీఓ జీవరత్నం, డిపివో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో శంకర్,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు తో పాటు రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ డాక్టర్ గోపి ని కలిసి న మాజీ మంత్రి జోగురామన్న

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 16, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా రై తుబంధును వెంటనే చెల్లించా లని, రైతుబంధు రుణమాఫీ అందజేయాలని, మాజీ మం త్రి జోగు రామన్న డిమాండ్ చేశారు. సోమవారం మాజీ మంత్రి హరీష్ రావును కలిసి ఆదిలాబాద్ రైతు కుటుంబా లతో సేకరించిన సంతకాల ప త్రాలను ఆయనకు అంద జే శారు. అసెంబ్లీలో ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని కోరారు. అలాగే రాష్ట్ర వ్యవసాయ శా ఖ కమిషనర్ డాక్టర్ గోపి ని కలిసి వినతి పత్రంతో పాటు సంతకాల పత్రాలను అందజే శారు. తక్షణం రాష్ట్ర ప్రభు త్వం రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించి రైతు సమస్యలను పరిష్కరించాల ని కోరారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ ఆదిలాబాద్ నియోజక వర్గం లో 59 వేల మంది రైతులకు మూడు దఫాలుగా రైతుబం ధు అందలేదని అలాగే 17 వేల మంది రైతుల కు రుణ మాఫీ కాలేదని అన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వం లో రైతుల కు ఎలాంటి ఇబ్బందులు తలె త్తలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు రైతు కుటుంబాలు తీ వ్రంగా నష్టపోతున్నారని పే ర్కొన్నారు. ఆదిలాబాద్ రైతు లు ఎదుర్కొంటున్న ఇబ్బందు లపై మంత్రి హరీష్ రావుకు వివరించామని తెలిపారు. రై తుల ఇబ్బంది పై బి ఆర్ఎస్ పార్టీ అనేకసార్లు పోరాటాలు చేపట్టి వారి పక్షాన నిలవడం జరిగిందన్నారు. రైతు బంధు, రుణమాఫీ రైతులకు తక్షణం అందించకుంటే రైతుల పక్షాన మరిన్ని ఉద్యమాలకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంద ని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ పార్టీ నాయకు లు నారాయణ, లింగారెడ్డి, ప్ర హ్లాద్, జగదీష్, రాజన్న, రాజు పరమేశ్వర్ పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో మృతి చెందిన గిరిజనులు అర్జున్

**మార్చి 16 సిర్పూర్ (టి) నియోజకవర్గం. ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పవర్‌గూడ గ్రామపంచాయతీ పరిధిలోని కాలేజీగూడ (రాంనగర్)లో గిరిజనుడు హత్యకు గురైన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. పవర్‌గూడకు చెందిన కురిసెంగ అర్జున్ (40) మృతుడిగా గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు అర్జున్ కూలి పనులు చేస్తూ జీవనం సాగించేవాడు.



ఆదివారం రాత్రి కాలేజీగూడలో నిర్మాణంలో ఉన్న ఇంటి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు అతనిపై బండరాళ్లతో దాడి చేసి హత్య చేసినట్లు తెలుస్తోంది. సోమవారం ఉదయం కాలనీవాసులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న జైనూర్ సిఐ రమేష్ పోలీసులతో కలిసి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన స్థలాన్ని పవర్‌గూడ సర్పంచ్ తొడసం రాజేందర్‌తో పాటు పలువురు గ్రామస్థులు సందర్శించారు.

## అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ప్రముఖ గాయని



**బాసర: మార్చ్ 16 (ప్రజాజ్యోతి):** ప్రముఖ దిగ్గజ గాయని ఎస్. జానకి నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ బాసర క్షేత్రాన్ని ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అర్చకులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఆలయ ఏఈఓ శ్రీనివాస్ వైదిక బృందం ఆలయ మర్యాదలతో ఆమెకు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ప్రధాన అర్చకులు సంజీవ్ హరీష్ మహారాజ్ ఆమెను శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సరస్వతీ పుత్రురాలిగా పేరుగాంచిన జానకి జ్ఞాన ప్రదాయిని అయిన బాసర అమ్మవారిని దర్శించుకోవడం పట్ల అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా సంక్షేమ అధికారిని గాజుల వినూత్నను మర్యాద పూర్వకంగా కలిసిన దివ్యాంగుల అధ్యక్షులు ఇస్సాక్ అలీ .

**ఖానాపూర్ మార్చి 16( ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా సంక్షేమ రెగ్యులర్ అధికారిగా గాజుల వినూత్న ఇటీవల బాధ్యతలు తీసుకున్న సందర్భంగా స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇసాకలి తదితరులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలు తెలుపుకున్నారు. ఈ నేపథ్యంలో సహానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం అయ్యేవిధంగా చూస్తామని హామీయిచ్చారని తెలిపారు . ఇందులో సీనియర్ అసిస్టెంట్ రవి కాంత్, జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ, సత్యనారాయణ, రాజన్న, ఇసాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు భవిష్యత్తులో దివ్యాంగుల సమస్యల పట్ల సహకరించాలని కోరారు

# మెడికల్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకొని వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 16, (ప్రజా జ్యోతి):** మారుమూల గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మకంగా అందిస్తున్న స్పెష లిస్ట్ మెడికల్ క్యాంప్ ను సద్వి నియోగం చేసుకొని వైద్యుల సలహాలు, సూచనలు పాటిం చాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమ వారం సాత్నాల మండలంలో ని సైద్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పె షలిస్ట్ మెగా వైద్య శిబిరాన్నీ, మేడిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో తెలంగాణ స్టేట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ అసోసియేషన్ ఆ ధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, రిమ్స్ వైద్యుల సహకా రంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులలో అందిస్తున్న వైద్య సేవలపై రోగులను, వైద్యులను వివరాలు కలెక్టర్ ఆరా తీసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్పెషలిస్ట్ డాక్టర్లు, కంటి వైద్యులు, ఆర్థోపె డిక్, జనరల్ ఫిజీషియ న్లు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్యులు సూచించిన సలహాలు పాటించాలని, అవసరమైన వారి ని మెరుగైన చికిత్స కోసం రి మ్స్ కు తరలిస్తామని తెలిపా రు. గర్భిణీలు తప్పనిసరిగా ఐదవ నెలలో టిఫా స్కాన్ చేయించుకోవాలని సూచించారు. గ్రామాల్లోని నిరుద్యోగ యువత కోసంమే 20వ తేదీన జిల్లా స్థాయిలో భారీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. దాదాపు 5,000 నుండి 7,000 వరకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని,ని రుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రారంభంలో జీతాలు తక్కువగా ఉన్నప్పటికీ, కష్టపడి పని చేస్తే భవిష్యత్తులో మంచి వేతనాలు లభిస్తాయ ని యువతకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా స్వయం



సహాయక సంఘాల మహిళా స భ్యుల హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చే యాలని వైద్య శాఖ అధికారు లను ఆదేశించడం జరిగింద న్నారు.అనంతరం మేడిగూడ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ మె గా వైద్య శిబిరాన్నీ కలెక్టర్ ప్రా రంభించారు. అనంతరం మేడి గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఉమ- మహే ష్ దంపతుల నూతన గృహ ప్రవేశానికి హాజరై ఇంటిని ప్రా రంభించారు. మండలంలో మంజూరైన 33 ఇళ్లలో ఇప్ప టికే 23 ఇళ్లు స్లాబ్ దశలో ఉ న్నాయని, వాటిని త్వరిత గ తిన పూర్తి చేసి లబ్ధిదారులు గృహ ప్రవేశం చేసేలా చూడా లని అధికారులను ఆదేశించా రు. రాబోయే ఐదేళ్లలో ఇళ్లు లేని అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు మం జూరవుతాయని ఆయన భరో సా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రా థోడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, త హసీల్దార్ రామారావు, ఇంచార్జి ఎంపీడీవో గంగాధర్, చాంబ ర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్స్ అసోసియేషన్ ప్రతినిధులు శివ ప్రసాద్, స్థానిక సర్పంచ్ లక్ష్మీ, వైద్య సిబ్బంది, ఇతర వైద్యులు, సిబ్బంది గ్రామస్తు లు, రోగులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

**ఆదిలాబాద్ బ్యూరో,మార్చి 16, (ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నా రు. సోమవారం కలెక్టరేట్ స మావేశ మందిరంలో రోడ్డు భ ద్రత, సంబంధిత అంశాలపై ఎ స్పీ అఖిల్ మహాజన్ తో కలిసి సంబంధిత శాఖల అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదా రి భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని, ప్రమాదాల నివారణకు రవాణా, పోలీస్ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ము ఖ్యంగా ప్రమాదాలు ఎక్కువ గా జరిగే ప్రాంతాల వద్ద హెచ్చ రిక బోర్డులు ఏర్పాటు చేయా లని, నిబంధనలు ఉల్లంఘిం చే వాహన దారులపై కఠిన చ ర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకై విస్తృత అవగాహ నా కార్యక్రమాలు చేపడుతు న్నామని వివరించారు. అంత కుముందు మండలాల వారీ గా రోడ్డు ప్రమాదాలు జరిగే హా ట్ స్పాట్ లను, నివారణ చ ర్యలపై పవర్ పాయింట్ ప్రెజెం టేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఈ సమావేశం లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మట్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవం తి, జిల్లా రవాణా శాఖ అధికా రి శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ ఈ నర్సయ్య, డిపిఓ రమేష్, వైద్యారోగ్య శాఖ అధికారి న రేందర్ రాథోడ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమాశ్రీ, పోలీస్, రవాణా, ఇతర సం బంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మనసున్న మహారాజు దండు తిరుమల్

**సారంగాపూర్, మర్చి 16,ప్రజా జ్యోతి :** అడెల్లి పోచమ్మ తల్లి ఆశీస్సులతో ఆపద్బాంధవుడిగా కదిలాడు,కరువు కాలంలో ప్రజలను కాపాడిన గ్రామ దేవతగా వెలిసి, కష్టాలను తొలగించే కల్పవల్లిగా ప్రసిద్ధి చెందిన అడెల్లి గ్రామంలో పుట్టి, భక్తిని సేవ రూపంలో చాటుతున్నాడు అడెల్లి గ్రామనికి చెందిన దండు తిరుమల్ అత్యవసరంగా అదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్ లో అఖిల అనే పేసెంట్ కు ~~ప్~~+ ప్లేట్లెట్స్ పడిపోయి ప్రమాద స్థితిలో వెళ్లిపోగా సమయానికి ఆదిలాబాద్ లో దాతలు దొరకక పోవడంతో చాలా అవస్థలు పడ్డారు.వెంటనే పేసెంట్ ను కాపాడేందుకు నిర్మల్ సంప్రదించగా వెంటనే గ్రూప్ ద్వారా సమాచారం తెలుసుకున్న తిరుమల్ వెంటనే అడెల్లి గ్రామం నుండి నిర్మల్ వెళ్ళి ప్లేట్లెట్ దానం చేసి మానవత్వం చాటుకున్నాడు.ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.



# ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పన

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 16 ,( ప్రజాజ్యోతి ):** భైంసా పట్టణంలోని జిపిఎల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ శాస్త్రవేత్త బి. తిరుపతి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల ప్రజల్లో ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధం లో ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ మార్గాలను ఆయన విద్యార్థులకు వివరించారు. సి.పి.సి.బి రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన బయో-డిగ్రేడబుల్ (జీవ విచ్ఛిన్నం చెందే) సంచుల వివరాలను విద్యార్థులకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# రైతులు కూరగాయల పంటల సాగు విస్తీర్ణం పెంచాలి

కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 16 ,( ప్రజాజ్యోతి ):** రైతులు జిల్లాలో కూరగాయల పంటల సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్లోని తన చాంబర్లో సోమవారం పలువురు రైతులకు, ఉచిత ఐదు రకాల కూరగాయల విత్తనాలు గల కిట్ లను అందించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రైతులు కూరగాయల సాగును పెంచేలా కృషి చేయాలని అన్నారు. ఐదు రకాల కూరగాయల విత్తనాలు గల కిట్ల ద్వారా రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. ఈ విత్తనాల ద్వారా నాణ్యమైన కూరగాయలు ఉత్పత్తి అవుతాయని పేర్కొన్నారు. రైతులందరూ ఈ విత్తనాలను సాగు చేసేలా దృష్టి సారించాలని సూచించారు. ఉద్యానవన పంటల అధికారుల మండలాలలో ఈ విత్తనాల కిట్లు పంపిణీ చేయబడతాయని వివరించారు. ఈ విత్తనాలు అర ఎకరంలో సాగు చేయడానికి సరిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన పంటల అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# సమిష్టి కృషితోనే మాదక ద్రవ్యాల నిర్మూలన

అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వెల్లడించారు. పా ఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లో 100 మీటర్ల పరిధిలో సిగరెట్లు, గుట్కాలు, ఇత ర మాదక పదార్థాల విక్రయం జరగకుండా ప్రత్యేకంగా పర్య వేక్షణ చర్యలు చేపట్టామని వి వరించారు. గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించిన రైతుల పై చట్టపరమైన చర్యలు తీసు కోవడంతో పాటు అటువంటి రైతులకు ప్రభుత్వ పథకాలు అందకుండా చర్యలు తీసుకో వడం జరుగుతుందని తెలిపా రు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, జిల్లాను గంజా యి, మాదక ద్రవ్యాలను అరిక ట్టేందుకు పోలీస్ శాఖ కట్టుది ట్టమైన చర్యలు కొనసాగిస్తుం దని వివరించారు. రైల్వే స్టేష న్లు, ప్రధాన రహదారుల ద్వారా గంజాయి రవాణా జరగ కుండా పోలీస్ బృందాలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మెడికల్ షాపుల్లో నిషేధిత డ్రగ్స్ విక్రయం, దుర్వినియోగం జరగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలకు బానిసైన వ్యక్తులకు డి-అడిక్షన్ సెంటర్లు, కౌన్సెలింగ్ కేంద్రాల ద్వారా చికిత్స అందిస్తున్నా మని, గంజాయి సేవిస్తున్న వారిని యూరిన్ టెస్ట్ కిట్స్ ద్వారా పరీక్షల గుర్తించి చట్టపర మైన చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. ఈ సమావే శంలో ఐటిడిఎ యువరాజ్ మ ర్మాట్, అదనపు కలెక్టర్ రాజే శ్వర్, ఆర్డీఓ స్రవంతి, జిల్లా ర వాణా శాఖ అధికారి శ్రీనివాస్, డిపిఓ రమేష్, వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, ఎక్సయిజ్ సూపరింటెం డెంట్ హిమశ్రీ, ఆర్అండ్ బి విద్యా, సంబంధిత శాఖల అధి కారులు, పాల్గొ న్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఇండ్లను పరిశీలించిన తహసిల్దార్



**నేరడిగొండ మార్చి 16(ప్రజాజ్యోతి):** మండలంలోని బోరిగాం గ్రామ పంచాయతీ పరిధిలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాద ఘటనలో నష్టపోయిన బాధితులను రెవెన్యూ అధికారులు పరామర్శించారు. సోమవారం మండల తహశీల్దార్ ఖలీం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగారావు ఘటనా స్థలాన్ని సందర్శించి, షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైన ఇళ్లు, కొట్టాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడిన తహశీల్దార్ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ రాథోడ్ వినీష్, గ్రామస్తుల సమక్షంలో జరిగిన ఈ పరిశీలనలో ప్రమాదంలో మూడు ఇళ్లు, రెండు కొట్టాలు పూర్తిగా కాలిపోవడంతో బాధితులు తీవ్రంగా నష్టపోయినట్లు అధికారులు గుర్తించారు. కట్టుబట్టలతో మిగిలిన వారి దయనీయ పరిస్థితిని చూసి అధికారులు చలించిపోయారు. నష్టానికి సంబంధించిన సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తామని, బాధితులకు త్వరితగతిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ భరోసా ఇచ్చారు.

**బాధితులకు అండగా ఉంటాం:**

సర్పంచ్ ప్రభుత్వ సహాయం అందే వరకు గ్రామ పంచాయతీ తరపున బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని సర్పంచ్ రాథోడ్ వినీష్ తెలిపారు. ఈ ఘటనలో సుమారు రూ.20 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరపడం పట్ల గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ గులాబ్ సింగ్, జాదవ్ రాజేష్, బాధితులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలు పరిష్కరించి పోలీసులపై నమ్మకం పెరిగేలా కృషి చేయాలి

**సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం లో గ్రీవెన్స్ డే**

**బాధితుల ఫిర్యాదులపై తక్షణమే పరిష్కరించాలని అధి కారులకు ఫోన్ ద్వారా సూచ నలు**

**పోలీస్ ముఖ్య కార్యాలయం లో**

**32 మంది తమ సమస్యల పై ఫిర్యాదులు**

**అసాంఘిక కార్యకలాపాల పై 8712659973 నెంబర్ కు వా ట్సాప్ ద్వారా సమాచారం అందించండి**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 16, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ప్రజలు సు దూర ప్రాంతాల వారు జిల్లా కేంద్రంలోని పోలీస్ ముఖ్య కా ర్యాలయంలో సమస్యల పరి ష్కారానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ని సంప్ర దించారు. యథావిధిగా ప్రతి సోమవారం ఆదిలాబాద్ పో లీస్ ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా జిల్లా నలుమూ లల నుండి పోలీసు ముఖ్య అధికారిని కలవడానికి వచ్చి న 32 మంది బాధితుల ఫిర్యా దులను జిల్లా ఎస్పీ స్వయం గా నేరుగా విని, సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి త్వరిత గతిన పరిష్కరించాలని సూ చించారు. బాధితుల సమస్య లను పరిష్కరించినప్పుడు, సత్వర న్యాయం చేసినప్పు డు పోలీసు వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని సూచించారు. ఎలాంటి సంద ర్భంలోనైనా జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల సేవలకై అందుబాటులో ఉంటూ విధు లను నిర్వర్తిస్తుందని సూచిం చారు. అందిన ఫిర్యాదులలో భూ సమస్యలు, కుటుంబ క లహాలు, భార్యాభర్తల సమ స్యలు, పోలీస్ స్టేషన్లో కేసుల పురోగతి, తదితర అంశాలు స్వీకరించబడినవి వాటితో పా టు సివిల్ తగాదాలు తదితర విషయాలలో చట్ట ప్రకారం న డుచుకోవాలని అధికారులకు ఆదేశించారు. సుదూర ప్రాం తాల వారు జిల్లా ఎస్పీ కి నేరు గా సంప్రదించాలంటే, అసాం ఘిక కార్యకలాపాలపై సమా చారం అందించాలంటే 8712 659973 కి వాట్సాప్ ద్వారా సమాచారం తెలియ జేయ వచ్చన్నారు. సమాచారం అం దించిన వారి వివరాలు గో ప్యంగా ఉంచబడతాయని తె లిపారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండ రాజు, ప్రజా ఫిర్యా దుల విభాగం అధికారిని జై స్వాల్ కవిత సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక డ్రైవ్



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 16, (ప్రజా జ్యోతి):** జిల్లాలో ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా రోడ్ల పక్కన, పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం సేవిం చడం (ఓపెన్ డ్రింకింగ్) పై కఠి న చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ప్రజల భ ద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రత్యే క డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆ యన వెల్లడించారు. ఈ చర్య ల్లో భాగంగా ప్రతిరోజు జిల్లా లో 20 ప్రత్యేక పోలీస్ బృందా లు ఏర్పాటు చేసి ముఖ్య ర హదారులు, బస్ స్టాండ్లు, పా ర్కులు, మార్కెట్ ప్రాంతాలు, ఇతర పబ్లిక్ ప్రదేశాలలో తని ఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బంది కలి గించే వ్యక్తులపై ఇకనుండి నే రుగా ఎఫ్ఐఆర్ నమోదుచేసి, పబ్లిక్ న్యూసెన్స్ కేసులు న మోదు చేయడం జరుగుతుం దని జిల్లా ఎస్పీ స్పష్టం చేశా రు. ప్రజా ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల రోడ్డు ప్రమా దాలు, గొడవలు, ఇతర నేరా లు జరిగే అవకాశాలు ఎక్కు వగా ఉంటాయని ఆయన పే ర్కొన్నారు. అందువల్ల ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పబ్లిక్ ప్ర దేశాల్లో మద్యం సేవించడం మానుకోవాలని సూచించారు. ప్రజలు కూడా తమ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా ఓపెన్ డ్రింకింగ్ జరుగుతున్నట్లు గమ నిస్తే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100 కు సమా చారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ కోరారు. జిల్లాలో శాంతిభద్రత లు కాపాడేందుకు పోలీస్ శా ఖ కట్టుదిట్టమైన చర్యలు కొన సాగిస్తుందని ఆయన తెలిపారు.

# వచ్చేనెల 15 వరకు డీసెట్ 2016 దరఖాస్తులు

**మే 21 22 తేదీలలో సిబిటి పరీక్ష**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 16, (ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయ పరీక్షలు రాసేవా రి నుంచి ఏప్రిల్ 15 వరకు డీ సెట్ దరఖాస్తులు స్వీకరించ నున్నట్లు అధికారులు తెలియ జేశారు. తెలంగాణ ప్రభుత్వం, పాఠశాల విద్యా శాఖ ఆదేశా లను అనుసరిస్తూ ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ప్రభుత్వ ఉపాధ్యా య శిక్షణ సంస్థ ఆ దిలాబాద్ ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్దుల్ హై పలు అంశాలను సూచిస్తూ పత్రికా ప్రకటన వి డుదల చేశారు. తెలంగాణ డి ప్లొమా ఇన్ ఎలి మెంటరీ ఎ డ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2026 (టిజిడిఈఈసెఈ టి2026)కు హాజరు కావాల ను కునే అభ్యర్థు లందరికీ ఈ విషయం తెలియజేశారు. నోటిఫికేషన్ 27.02.2026న జారీ చేయబడిందని, 28. 02. 2026న వార్తా పత్రికలలో ప్రచురించబడిందని పేర్కొన్నా రు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ డైట్లు / ప్రైవేట్ అన్-ఎయిడెడ్ ఎలిమెంటరీ టీచర్ ఎడ్యుకేషన్ ఇన్స్టి ట్యూషన్స్లో (డి.ఎల్.ఎడ్) (మైనారిటీ నాన్-మైనారిటీతో సహా) 2026-2028 విద్యా బ్యాచ్లో రెండేళ్ల కోర్సులో ప్ర వేశం కోసం టి జి డి ఈ ఈ సి ఈటీ -2026 ద్వారా కంప్యూ టర్ ఆధారిత పరీక్ష (సిబిటి) (ఆన్లైన్ మోడ్) ద్వారా డి. ఎల్.ఎడ్ (డిప్లొమా ఇన్ ఎలి మెంటరీ ఎడ్యుకేషన్), డి. పి. ఎస్.ఇ (డిప్లొమా ఇన్ ప్రీ- స్కూల్ ఎడ్యుకేషన్) దరఖా స్తులు ఆహ్వానిస్తున్నారు. టి జి డీ సెట్ -2026 దరఖాస్తు ఫీజు చెల్లింపు, దరఖాస్తుల సమర్పణ 15.03.2026 ఉద యం 10.30 గంటల నుండి ప్రారంభమవుతుందని, దరఖాస్తు ఫీజు చెల్లింపు, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 15. 04.2026 రాత్రి 11.30 గంట లకు ముగుస్తుందని తెలిపా రు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సిబిటి) 21.05.2026 & 22. 05.2026 తేదీలలో నిర్వహిం చబడుతుంది. దరఖాస్తు ఫీజు ఇతర అభ్యర్థులకు రూ. 50 0/- (ఐదు వందల రూపా యలు మాత్రమే), ఎస్సీ ఎస్టీ వికలాంగులకు అభ్యర్థులకు రూ. 450/- (నాలుగు వందల యాభై రూపాయలు మాత్ర మే) ఆన్లైన్ చెల్లింపు గేట్వే ద్వారా చెల్లించాలని సూచిం చారు. సమాచార బులెటిన్ ఇ ప్పటికే 05.03.2026 నుండి https://deecet.cdse.telangana.gov.inలో అందుబాటులో ఉంది. ఏదైనా సందేహాల నివృత్తి కోసం అభ్యర్థులు హెల్ప్ లైన్ నంబర్: 8317567404కు కాల్ చేయవచ్చు.

# గంజాయి పై ఉక్కు పాదం

**74 గంజాయి మొక్కలు స్వాధీనం**

**ఇద్దరు నిందితులు అరెస్టు, రిమాండ్**

**బోథ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**

**జొన్న పంటలో అంతర పంట గా గంజాయి సాగు**

**గంజాయి పండిస్తున్న వారిపై ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు**

**బోథ్ సిఐ డి గురుస్వామి**



**బోథ్, మార్చి 16, (ప్రజా జ్యోతి):** అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 74 గంజాయి మొక్కలు స్వా ధీనం పరుచుకోవడం జరిగిందని, కేసు నమోదు చేసి కాంబ్లే ముకుందరావు (63) o/శీ కండు, చింతల్ బోరి గ్రామం, బోథ్ మండలం, కనక మారుతి (28) o/శీ భూమ న్న, ధర్మపురి గ్రామం, బజార్ హత్నూర్ మండలం లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ గురుస్వామి తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు జొన్న పం టలో అంతర పంటగా సాగు చేస్తున్న 74 గంజాయి మొక్క లను స్వాధీనం చేసుకున్నట్లు బోథ్ సిఐ డి గురుస్వామి తెలిపారు. సోనాల మండలం కేంద్రం లో నిందితుడు కనక మారుతి రెండు మొక్కలతో ఉండగా బోత్ పోలీస్ సిబ్బం ది పట్టుకుని విచారించడం జరిగిందని, విచారణలో కాం బ్లె ముకుందరావు వద్ద కొనుగో లు చేసినట్టు తెలిపాడం జరిగిందని అన్నారు. ఈ సమా చారంతో ఆదివారం బోథ్ మండలం చింతల్ బోరి గ్రా మం లో గల నిందితుడు కాం బ్లే ముకుందరావు 1.2 ఎకరా లలో ఉన్న పంట చేన్లో తనిఖీ చేయగా జొన్న పంటలో అంత ర పంటగ గంజాయిని పట్టు కోవడం జరిగిందని తెలిపారు. ఇద్దరినీ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. గంజాయి సాగు, సేవించడం, రవాణా చేయడం, వ్యాపారం చేయడం చట్ట రీత్యా నేరమని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హె చ్చరించారు. గంజాయి సాగు చేసిన వారికి ప్రభుత్వ పథకా లు వర్తించకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలి పారు. ఆదిలాబాద్ జిల్లా పోలీసులకు గంజాయి పై ఎ లాంటి సమాచారం ఉన్న తెలియజేయాలని తెలిపారు. స మాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడ తాయని అన్నారు. గంజాయి రహిత జిల్లా ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వ్యసనాల బారిన పడకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోత్ ఎస్సై వి పురుషోత్తం సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.



## తల సేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం

**జన్నారం :** పీసిఆర్ ఫౌండేషన్ స్థాపించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తల సేమియా బాధితుల కోసం సోమవారం జన్నారం మండల కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సుమారు 50 మంది దాతల నుండి రక్తం సేకరించారు. పీ సి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కెసిఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి సంవత్సరం అయిందని, ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని, మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్, పొనకల్ సహకార సంఘం మాజీ చైర్మన్ అల్లం రవి, పొనకల్ ఉపసర్పంచ్ అప్పాల జలపతి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, నాయకులు ఫజాల్ ఖాన్, మున్వర్ అలీ ఖాన్, కాంగ్రెస్ నాయకులు ముత్యం రాజన్న, రజాక్,మోసిన్ ఖాన్, బిజెపి నాయకులు గోలి చందు, సందవేణి పవన్, ఎం ఆర్ పీ ఎస్ మండల అధ్యక్షులు ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులు త్వర గా పరిష్కరించాలి



ఐటీడీఏ పివో యువరాజ్ మార్మాట్

**ఉట్నూర్, మార్చి: 16 (ప్రజా జ్యోతి):** ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖా స్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలిం చి త్వరగా పరిష్కరించే విధం గా అధికారులు సమన్వయం తో చర్యలు తీసుకోవాలని స మగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రా జెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ అన్నారు. సోమ వా రం కార్యాలయం నిర్వహించి న ప్రజావాణి కార్యక్రమంలో వి విధ సమస్యలపై ప్రజల నుం చి అర్జీలు స్వీకరించారు. ఉట్నూర్ మండలం ఘన్ పూ ర్ గ్రామానికి చెందిన ఆత్రం లో కేష్ తనకి పై చదువుల నిమి త్తం ల్యాప్ టాప్ మంజూరు క ల్పించామని, సిర్పూర్ (యు)మండలం సిర్పూర్ గ్రా మానికి చెందిన గేడం గజా నంద్ తనకి ఏకలవ్య పాఠ శాలలో స్లీపర్ ఉద్యోగం కొరకు కోరారు. సిరికొండ మండలం సిరికొండ గ్రామానికి చెందిన రామారావు తనకి సోలార్ పంపు సేంట్ మంజూరు కొర కు అర్జీ కోరారు,వివిధ ప్రాంతా ల నుండి వచ్చిన ప్రజలు పిం ఛన్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథ కాల మం జూరు, వ్యవసా య, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరి ష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ హామీలు ఏవీ? తక్షణమే అమలు చేయాలి

**- తహశీల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి**

**దండేపల్లి, మార్చి 16(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ దండేపల్లి మండల బీజేపీ నాయకులు సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా, ప్రజలకు ఇచ్చిన ప్రధాన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. రైతు భరోసా, నిరుద్యోగ భృతి, కొత్త పెన్షన్ల మంజూరులో జరుగుతున్న జాప్యాన్ని వారు నిరసించారు. ధరణి సమస్యలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు రవి,గోపతి రాజయ్య,పత్తిపాక సంతోష్, ముత్తే అనిల్,దుమ్మని సత్తయ్య, శేఖర్, రాజేష్,వెంకటేష్, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

